# ఆవిష్కరణలు.. పాలన వ్యవస్థలో ఏఐ


## ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర



- జనవరి 28న ప్రారంభమైన నాగోబా జాతర సందర్భంగా అభిషేకానికి అవసరమయ్యే గంగాజలం (గోదావరి నదీజలం) కోసం మెస్రం వంశీయులు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నుంచి మహాపాదయాత్ర చేపట్టారు.
- మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు మీదుగా ప్రవహించే గోదావరి నది నుంచి వీరు గంగాజలం సేకరించి, రానుపోను 215 కి.మీ మేర కాలినడకన ప్రయాణిస్తారు.
- మెస్రం వంశీయుల కులదైవం
- ఈ నాగోబా (శేషనారాయణమూర్తి) జాతర రాష్ట్ర గిరిజన పండుగగా గుర్తింపు పొందింది. సమ్మక్క సారలమ్మ గిరిజన జాతర తర్వాత దేశంలో రెండో అతి పెద్ద గిరిజన జాతరగా ఖ్యాతి పొందింది.
- సర్ప జాతిని పూజించడమే ఈ పండుగ ప్రత్యేకత.
- మెస్రం వంశీయులు యేటా పుష్య మాసంలో నెలవంక చూసి ఆరాధ్య దైవాన్ని దర్శించుకున్నాక, ఛకడ ఎడ్లబండి (నాగోబా ప్రచార రథం)తో 7 గ్రామాల్లో జాతర ప్రచారం నిర్వహిస్తారు. మొత్తం 10 రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది.

## లెబనాన్ అధ్యక్షుడిగా జోసెఫ్ ఔన్

- లెబనాన్ నూతన అధ్యక్షుడిగా ఆ దేశ సైనిక కమాండర్ జోసెఫ్ ఔన్ ఎన్నికయ్యారు.
- ఇజ్రాయెల్–హెజ్‌బొల్లా మధ్య 14 నెలల ఘర్షణకు ముగింపు పలుకుతూ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని వారాల్లో ఈ పదవి భర్తీ అయింది.
- లెబనాన్ సార్వభౌమాధికార దేశం. రాజధాని: బీరుట్
- ఉత్తర, తూర్పు సరిహద్దులో సిరియా, దక్షిణ సరిహద్దులో ఇజ్రాయెల్ ఉన్నాయి.
- మధ్యధరా సముద్రతీరంలో అరేబియన్ దేశాల మధ్య ఉంది.



## ద యూఎన్ వరల్డ్ ఎకనమిక్ సిచ్యువేషన్ అండ్ ప్రాస్పెక్ట్స్ 2025

- భారత ఆర్థిక వ్యవస్థ 2025లో 6.6% వృద్ధిని నమోదు చేయొచ్చని ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన 'ద యూఎన్ వరల్డ్ ఎకనామిక్ సిచ్యువేషన్ అండ్ ప్రాస్పెక్ట్స్ (ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అవకాశాలు) 2025' నివేదిక అంచనా వేసింది. దీనికి బలమైన ప్రైవేటు వినియోగం, పెట్టుబడులు ఇందుకు మద్దతుగా నిలవవచ్చని పేర్కొంది.

**నివేదికలోని ముఖ్యాంశాలు**


- దక్షిణాసియా 2025లో 5.7%, 2026లో 6% చొప్పున వృద్ధిని నమోదు చేయొచ్చు. భారతదేశ బలమైన పనితీరుకు తోడు భూటాన్, నేపాల్, శ్రీలంక వంటి ఇతర దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఇందుకు దోహదం చేయొచ్చు.
- 2024లో భారత ఆర్థిక వ్యవస్థ 6.8% వృద్ధి నమోదు చేయగా.. 2025లో 6.6%, 2026లో 6.8% రాణించగలదు. మౌలికరంగ వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం చేస్తున్న మూలధన వ్యయాల ప్రభావం రానున్న సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థపై ఎన్నో రెట్లు ఉంటుందని అంచనా వేసింది.
- సేవలు, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కొన్ని రకాల వస్తు ఎగుమతుల్లో బలమైన వృద్ధి భారత ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలుస్తుందని తెలిపింది.
- సరఫరా వైపు చూస్తే తయారీ, సేవల రంగాల వృద్ధి కూడా 2025, 2026లో చేదోడుగా నిలవగలదు.
- 2024లో సానుకూల వర్షాల వల్ల 2025లో వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని పేర్కొంది.
- భారత్‌లో భారీ స్థాయి మౌలిక ప్రాజెక్టులు, ఫిజికల్, డిజిటల్ అనుసంధానత, సోషల్ ఇన్‌ఫ్రాపై ప్రభుత్వం చేస్తున్న వ్యయాలు 2025 లోనూ బలంగా కొనసాగుతాయని అంచనా వేసింది.
- భారత్‌లో వినియోగదారు ధరల ద్రవ్యోల్బణం 2024లో 4.8 శాతంగా నమోదు కావొచ్చు. 2025లో ఇది 4.3 శాతానికి పరిమితం కావొచ్చు. ఆర్‌బీఐ నిర్దేశిత లక్ష్యమైన 2–6 శాతం మధ్యే ఉంటుందని అంచనా.




**కరెంట్ అఫైర్స్**

- పట్టణ ప్రాంత నిరుద్యోగం 2023లో 6.7 శాతంగా ఉంటే, 2024లో 6.6 శాతంగా ఉన్నట్టు వెల్లడించింది. ఉద్యోగాల్లో మహిళల భాగస్వామ్యం మెరుగుపడినట్టు తెలిపింది.
- 2025లో అంతర్జాతీయ ఆర్థిక వృద్ధి 2.8 శాతంగా.. ఆ తర్వాతి ఏడాది 2.9 శాతంగా నమోదు కావొచ్చు. 2023లో నమోదైన 2.8%, 2024కు అంచనా అయిన 2.8 శాతంతో పోలిస్తే పెద్దగా మార్పులేనట్లే. చైనాలో 2024లో 4.9%, 2025లో 4.8% వృద్ధి నమోదు కావచ్చు.

## ఏఐ యాక్షన్ సమ్మిట్ 2025కి హాజరు కానున్న ప్రధాని




- ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఫ్రాన్స్‌లో జరగనున్న ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యాక్షన్ సమ్మిట్–2025 కి ప్రధాని మోదీ హాజరు కానున్నారు.
- ఈ శిఖరాగ్ర సమావేశంలో తప్పుడు సమాచారం, సాంకేతిక దుర్వినియోగంతో సహా ప్రధాన AI అంశాలపై చర్చించనున్నారు.
- ఈ సమ్మిట్ కృత్రిమ మేధ పై ప్రజల ఆసక్తి, నమ్మకం, భవిష్యత్తులో కృత్రిమ మేధతో ఉద్యోగాలు, సమాజం, సంస్కృతి పై ప్రభావం, ఆవిష్కరణలు, ప్రపంచవ్యాప్తంగా పాలనవ్యవస్థలో AI పాత్ర వంటి అంశాల పై దృష్టి సారించనుంది.
- ఈ నేపథ్యంలో భారత్–ఫ్రాన్స్ మధ్య 10 బిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందాలు జరగనున్నాయి. ఇందులో 26 రాఫెల్ M ఫైటర్ జెట్‌లు, మూడు అదనపు స్కార్పీన్ కేటగిరీ సంప్రదాయ జలాంతర్గాములు ఉన్నాయి. వీటితోపాటు ఇరుదేశాల మధ్య మరికొన్ని కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది.

## 76వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు



- గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో హాజరయ్యారు.
- 73 ఏళ్ల మాజీ ఆర్మీ జనరల్ సుబియాంతో 2024, అక్టోబరులో ఇండోనేసియా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు.
- ఈ పర్యటనలో ఆయన ఇరుదేశాల సంబంధాలపై ప్రధాని మోదీతో చర్చలు జరిపారు.
- 1950 నుంచి భారత్ మిత్ర దేశాల నేతలను గణతంత్ర వేడుకలకు ఆహ్వానించడం సంప్రదాయంగా వస్తుంది. 1952, 53, 66ల్లో విదేశీ అతిథులు లేకుండా రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు.
- 2007లో పుతిన్ (రష్యా), 2008లో నికోలస్ సర్కోజీ (ఫ్రాన్స్), 2015లో బరాక్ ఒబామా (అమెరికా), 2016లో ఫ్రాన్స్వాయిస్ హోలన్ (ఫ్రాన్స్), 2018లో ఆసియాన్ దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవానికి ఆహ్వానించారు. 2021, 2022లో కొవిడ్ వల్ల ముఖ్య అతిథులుగా ఎవరు రాలేదు.
- 2023లో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్ సిసి , 2024లో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## హిమ్ కవచ్

- 20 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి మైనస్ 60 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వరకు అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా బహుళ పొరల దుస్తులను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) అభివృద్ధి చేసింది. వీటిని హిమ్ కవచ్ దుస్తుల వ్యవస్థ (HimKavach clothing system) గా పిలుస్తున్నారు.
- మంచుతో కప్పిన హిమాలయ పర్వత శ్రేణిలో పహారా కాస్తున్న భారత సైన్యం ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఎక్స్‌ట్రీమ్ కోల్డ్ వెదర్ క్లోతింగ్ సిస్టం (ECWCS) మూడు పొరల దుస్తుల కంటే హిమ్ కవచ్ దుస్తుల వ్యవస్థ (HimKavach clothing system) ఎంతో మేలు చేస్తుంది.
- తాజాగా ఈ హిమ్ కవచ్ దుస్తుల ప్రయోగ పరీక్షలు విజయవంతంగా డీఆర్డీవో పూర్తి చేసింది.

## జడ్ మోడ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని

- జమ్మూకశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లాలో జడ్ మోడ్ టన్నెల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. సరిహద్దు ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది.
- జమ్మూకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్ లో పాకిస్థాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా.. భారత్ యుద్ధం చేసింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతా బలగాలపై దాడులకు తెగబడ్డారు. కార్గిల్ ఉగ్రవాదుల హస్తగతమైతే.. శ్రీనగర్–లేహ్ మధ్య రాకపోకలు నిలిచేవి. ఈ సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా వెళ్లొచ్చు.

**ప్రత్యేకతలు**

- 8,500 అడుగుల ఎత్తులో రూ.2,400 కోట్లతో, 6.5 కి. మీ పొడవుతో ఈ సొరంగాన్ని శ్రీనగర్–లేహ్ హైవేపై నిర్మించారు.
- అత్యంత శీతలమైన లడఖ్‌ను అన్ని సీజన్లలో సందర్శించేందుకు ఉపయోగపడనుంది.
- ఈ సొరంగం రవాణా వ్యవస్థతో పాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకంగా మారనుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు.







**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్


## విద్య, ఉద్యోగ సమాచారం

### హైదరాబాద్‌లో ఫ్యాకల్టీ పోస్టులు..

**యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఖాళీగా ఉన్న కింది ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 40
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, మ్యాథ్స్ అండ్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఫిలాసఫీ, ఉర్దూ, హిస్టరీ, మెడికల్ సైన్సెస్, ఎకనామిక్స్ తదితరాలు
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 20
- వెబ్‌సైట్: https://uohyd.ac.in

### క్రెడిట్ అనలిస్టులు...

**స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: కన్సల్టెంట్ క్రెడిట్ అనలిస్ట్
- అర్హతలు: సీఏ, డిగ్రీ ఉత్తీర్ణత
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 4
- వెబ్‌సైట్: https://www.sidbi.in

### అసిస్టెంట్ పోస్టులు...

**ప్రభుత్వ రంగ సంస్థ సెమీ కండక్టర్ ల్యాబొరేటరీలో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 25
- పోస్టులు: అసిస్టెంట్ (అడ్మినిస్ట్రేటివ్ సపోర్ట్ స్టాఫ్)
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 26
- వెబ్‌సైట్: https://www.scl.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఏ ఉపగ్రహ ప్రయోగ వాహనంలో స్పేడెక్స్ మిషన్ నిర్వహించారు?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**

1. జాతీయ పండుగల సమాచారాన్ని సులభంగా యాక్సెస్ చేయడానికి రాష్ట్రపర్వ్ వెబ్‌సైట్, యాప్‌ను ఏ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది?
 1) మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్
 2) మినిస్ట్రీ ఆఫ్ కల్చర్
 3) మినిస్ట్రీ ఆఫ్ టూరిజం
 4) మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్
2. భారత్‌లో ఏటా వీర్‌బాల్ దివస్ గా ఏ రోజును పాటిస్తారు?
 1) డిసెంబర్ 24 2) డిసెంబర్ 25
 3) డిసెంబర్ 26 4) డిసెంబర్ 27
3. జనరల్ మైయా సందు ఇటీవల ఏ దేశ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు?
 1) ఫిన్లాండ్ 2) మాల్డోవా
 3) స్వీడన్ 4) నార్వే
4. వీక్షిత్ పంచాయత్ కర్మయోగి కార్యక్రమం ఏ ప్రచారంలో భాగం?
 1) డిజిటల్ ఇండియా
 2) ప్రశాసన్ గావ్ కి ఓర్
 3) భారత్ నిర్మాణ్
 4) ఆజాదీ కా అమృత్ మహోత్సవ్
5. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్–2024 ఏ మంత్రిత్వ శాఖ ద్వారా స్థాపించబడింది?
 1) మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్
 2) మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ
 3) మినిస్ట్రీ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్
 4) మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్
6. యూఎస్ఏ జాతీయ పక్షిగా అధికారికంగా గుర్తించినది ఏది?
 1) Bald Eagle
 2) American Robin
 3) Peregrine Falcon
 4) Golden Eagle
7. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్వామి వివేకానంద సహకారి బ్యాంక్ నియామిత్ పై ఎన్ని రూపాయలు పెనాల్టీని విధించింది?
 1) రూ. 700 లక్షలు
 2) రూ. 600 లక్షలు
 3) రూ. లక్ష 4) రూ. 2 లక్షలు
8. దోహాలో డిసెంబర్‌లో జరిగిన ఆసియా జూనియర్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో మహిళల జూనియర్ 87 కేజీల విభాగంలో మొత్తం 225 కిలోల బరువును ఎత్తి క్లీన్ అండ్ జెర్క్, స్నాచ్ ప్రదర్శనల కోసం అదనపు పతకాలను సాధించి రజత పతకాన్ని సాధించిన భారత వెయిట్ లిఫ్టర్ ఎవరు?
 1) మీరాబాయి చాను
 2) సాయ్‌కోమ్ బింద్యారాణి
 3) సనమచ చాను
 4) మార్టినా దేవి



**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 2 | 4. 2 |
| 5. 3 | 6. 1 | 7. 3 | 8. 4 |

1. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని అటల్ యువ మహాకుంభ్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
 1) కర్ణాటక 2) ఉత్తరప్రదేశ్
 3) నాగాలాండ్ 4) మధ్యప్రదేశ్
2. 45వ ప్రగతి సమావేశం ఎవరి ఆధ్వర్యంలో జరిగింది?
 1) గజేంద్రసింగ్ షెకావత్
 2) నరేంద్ర మోదీ
 3) జితేందర్ సింగ్ 4) జైశంకర్
3. నేషనల్–ఈ–గవర్నెన్స్ డివిజన్, ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం దేశ ఏ రంగంలో డిజిటల్ పరివర్తనను నడపడమే లక్ష్యంగా పెట్టుకుంది?
 1) వ్యవసాయం
 2) మౌలిక సదుపాయాలు
 3) సముద్రయానం
 4) సేవలు
4. సుజుకి మోటార్స్ ఏ దేశ ఆధారిత సంస్థ?
 1) సింగపూర్ 2) చైనా
 3) ఇండియా 4) జపాన్
5. ఉత్తరప్రదేశ్‌లోని ఏ నగరంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు?
 1) లక్నో 2) వారణాసి
 3) కాన్పూర్ 4) గోరక్‌పూర్
6. పార్కర్ సోలార్ ప్రోబ్ ఏ అంతరిక్ష సంస్థతో సంబంధం కలిగి ఉంది?
 1) జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ
 2) నేషనల్ ఏరోనాటిక్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్
 3) యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ
 4) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్
7. ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కాన్‌క్లేవ్‌ను ఏ నగరం నిర్వహిస్తుంది?
 1) న్యూఢిల్లీ 2) హైదరాబాద్
 3) చెన్నై 4) ముంబయి
9. ఓషన్ అనాక్సిక్ ఈవెంట్ 1ఎ ఏ కాలంలో జరిగింది?
 1) జురాసిక్ 2) ట్రియాసిక్
 3) పెర్మియన్ 4) సెటాషియస్
10. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఏ విమానం కజకిస్థాన్‌లోని అక్టౌ నగరానికి సమీపంలో కూలిపోయింది?
 1) ఎంబ్రాసెర్ 190 జెట్
 2) బోయింగ్ 737
 3) ఎయిర్‌బస్ ఎ380
 4) మార్టిన్ ఎఫ్35
11. డబ్ల్యూహెచ్‌వో ప్రకటించిన విధంగా ఇటీవల ఏ దేశం మార్బర్గ్ వైరస్ వ్యాప్తి ముగింపును ప్రకటించింది?
 1) ఉగాండ 2) రువాండ
 3) నైజీరియా 4) కెన్యా
12. బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలో అతిపెద్ద ఆనకట్ట నిర్మాణానికి ఇటీవల ఏ దేశం ఆమోదం తెలిపింది?
 1) ఇండియా 2) బంగ్లాదేశ్
 3) చైనా 4) నేపాల్
13. గుజరాత్‌లోని గిఫ్ట్‌సిటీలో ఏ దేశంలోని విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లను ఏర్పాటు చేయనున్నాయి?
 1) యూఎస్ఏ 2) యూకే
 3) కెనడా 4) చైనా
14. నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కాన్‌స్టిట్యూయెంట్ బోర్డు ఎవరిని నూతన చైర్మన్‌గా నియమించింది?
 1) డా. సందీప్ షా
 2) సుచరిత సింగ్
 3) సంజయ్ మూర్తి
 4) వీ రామకృష్ణన్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 2 | 3. 3 | 4. 4 |
| 5. 1 | 6. 2 | 7. 2 | 8. 1 |
| 9. 4 | 10.1 | 11. 2 | 12. 3 |
| 13. 2 | 14.1 | | |

1. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఇండోనేషియాకు చెందిన ఇరోన్ సుకందర్‌ను ఓడించి ఎఫ్ఐడీఈ మహిళల ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నది. ఈ చాంపియన్‌షిప్ ఏ నగరంలో జరిగింది?
 1) ఫ్లోరిడా 2) న్యూయార్క్
 3) బెర్లిన్ 4) పారిస్
2. గంటకు 450 కి.మీ వేగాన్ని అందుకోగల క్రూయిజ్ పేరుతో తదుపరి తరం హైస్పీడ్ రైలును ఏ దేశం ఆవిష్కరించింది?
 1) జపాన్ 2) చైనా
 3) దక్షిణకొరియా 4) శ్రీలంక
3. ఇటీవల ఏ ఉపగ్రహ ప్రయోగ వాహనంలో ఇస్రో స్పేడెక్స్ మిషన్ నిర్వహించారు?
 1) పీఎస్ఎల్వీ సీ 60
 2) పీఎస్ఎల్వీ సీ 59
 3) ఐవీఎం 3 4) ఫాల్కొనా
4. మన్ కీ బాత్ ఏ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికను హైలైట్ చేశారు?
 1) 100 2) 116
 3) 117 4) 120
5. విద్యుదీకరణ, మౌలిక సదుపాయాల నిర్వహణ కోసం ఐఆర్‌సీవోఎన్‌తో ఏ రైల్వే జోన్ భాగస్వామ్యం చేసుకుంది?
 1) దక్షిణ రైల్వే 2) తూర్పు రైల్వే
 3) ఉత్తర రైల్వే
 4) ఈశాన్య సరిహద్దు రైల్వే
6. ఆసియా యూత్ అండ్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్స్ 2024 లో భారత్ ఎన్ని పతకాలు సాధించింది?
 1) 30 2) 33 3) 42 4) 25
7. 86వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్ 2024లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
 1) మిథున్ మంజునాథ్
 2) ఎం. రఘు 3) దేవికా సింగ్
 4) ప్రణయ్ ఎంఎస్
8. 67వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
 1) గురుప్రీత్ సింగ్ 2) శివమ్ శుక్లా
 3) విజయ్‌వీర సిన్హా 4) జీతు రాయ్
9. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభించిన ఆరోగ్య ఉత్పత్తి పేరు?
 1) ICICI pru health
 2) ICICI pru women care
 3) ICICI pru protection
 4) ICICI pru wish
10. కంపెనీ ఆర్థిక నివేదికలను తప్పుగా చూపించినందుకు జై ప్రకాశ్ పవర్ వెంచర్స్ పై ఏ నియంత్రణ సంస్థ మొత్తం రూ.54 లక్షల జరిమానా విధించింది?
 1) సెబీ 2) ఆర్బీఐ
 3) ఐఆర్‌డీఏఐ 4) సీసీఐ
11. అంతర్జాతీయ అంటువ్యాధి సంసిద్ధత దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
 1) డిసెంబర్ 25 2) డిసెంబర్ 27
 3) డిసెంబర్ 28 4) డిసెంబర్ 15
12. 2024, డిసెంబర్ 26న సునామీ జ్ఞాపకార్థం 20వ వార్షికోత్సవం తమిళనాడులోని ఏ తీరప్రాంత జిల్లాల్లో నిర్వహించారు?
 1) చెన్నై, కాంచీపురం, కడళూర్
 2) నాగపట్నం, మైలాదుతురాయ్, కరైకల్
 3) తంజావూరు, వెల్లూరు, విల్లుపురం
 4) మధురై, రామనాథపురం, తిరునల్వేలి
13. సూర్యకిరణ్ అనేది భారత్, ఏ దేశం మధ్య సంయుక్త సైనిక వ్యాయామం?
 1) మయన్మార్ 2) నేపాల్
 3) థాయ్‌ల్యాండ్ 4) వియత్నాం
14. ఇటీవల వార్తల్లో కనిపించిన గ్రీన్ క్రాబ్ ఏ ప్రాంతానికి చెందినది?
 1) అట్లాంటిక్ మహాసముద్రం, బాల్టిక్ సముద్రం
 2) ఇరాన్ అండ్ కువైట్
 3) ఎర్ర సముద్రం 4) అంటార్కిటికా
15. పురావస్తు శాస్త్రవేత్తలు ఏ హరప్పా ప్రదేశంలో ఐదువేల సంవత్సరాల నాటి నీటి నిర్వహణ వ్యవస్థను కనుగొన్నారు?
 1) లోథాల్ 2) కాలిబంగన్
 3) రాఖీగర్హి 4) రోపార్
16. ఏ భారత నావికాదళ నౌక మారిషస్‌లో హైడ్రోగ్రాఫిక్ సర్వే నిర్వహించింది?
 1) ఐఎన్ఎస్ శార్దూల్
 2) ఐఎన్ఎస్ సర్వేక్షణ
 3) ఐఎన్ఎస్ విక్రాంత్
 4) ఐఎన్ఎస్ కాందేరి
17. దేశంలో ఏ విమానాశ్రయం ఉత్తమ దేశీయ విమానాశ్రయం బిరుదును పొందింది?
 1) ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
 2) ఛత్రపతి శివాజీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
 3) మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
 4) కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.2 | 2. 2 | 3.1 | 4.3 |
| 5.4 | 6. 2 | 7.2 | 8.3 |
| 9.4 | 10.1 | 11.2 | 12.2 |
| 13.2 | 14.2 | 15.3 | 16.2 |
| 17.3 | | | |

1. మోరిగావ్‌లోని పోబిటోరా వన్యప్రాణుల అభయారణ్యం సమీపంలో ఏ రాష్ట్రం యాంటీ డిప్రెడేషన్ స్క్వాడ్‌లను ప్రవేశపెట్టింది?
 1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
 3) మణిపూర్ 4) అసోం
2. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ 2025కు ఏ దేశం హోస్ట్ చేస్తుంది?
 1) ఫ్రాన్స్ 2) ఇండియా
 3) చైనా 4) రష్యా
3. 2024, డిసెంబర్‌లో నోరోవైరస్ వ్యాప్తిని ఏ దేశం నివేదించింది?
 1) ఫ్రాన్స్ 2) యునైటెడ్ స్టేట్స్
 3) చైనా 4) రష్యా
4. ఏడు ఖండాల్లో ఎత్తయిన శిఖరాలను అధిరోహించిన అతిపిన్న వయస్కురాలు ఎవరు?
 1) ప్రగతి బిస్త్ 2) కామ్య కార్తికేయన్
 3) సనయా గుప్తా 4) కీర్తి రావత్
5. ఎథికల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై ఆర్బీఐ కమిటీ చైర్మన్ ఎవరు?
 1) రఘురాం రాజన్ 2) ఉర్జిత్ పటేల్
 3) పుష్పక్ భట్టాచార్య
 4) నందన్ నీలేకని
6. డీబీఎస్ బ్యాంక్ ఇండియా సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?
 1) రఘురాం రాజన్ 2) ఉర్జిత్ పటేల్
 3) భట్టాచార్య 4) రజత్ వర్మ
7. సోలార్ అగ్రికల్చర్ ఫీడర్ 2.0ను ఏ రాష్ట్రం ప్రారంభించింది?
 1) మహారాష్ట్ర 2) బీహార్
 3) కర్ణాటక 4) తమిళనాడు
8. భారత సైన్యం లడఖ్‌లోని ఏ సరస్సు దగ్గర శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు?
 1) పాంగాంగ్ 2) ఇందిరా
 3) పులికాట్ 4) సాంబార్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 2 | 3. 2 | 4. 2 |
| 5. 3 | 6. 4 | 7. 1 | 8. 1 |


**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639